ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543 ★★★ Telephone : 4343

122419

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. న.పై.	పోస్టు ద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

విచిత్రమైన జలచరం

ప్లిమత్, సెప్టెంబర్ 11— ఇక్కడ సముద్ర తీరానికి ఒక విచిత్రమైన జలచరం కొట్టుకు వచ్చింది. దీని పొడవు 20 అడుగులు. లావు అరడు గులకంటె హెచ్చుగానే వుంది. తోక చాలా పొడవుగా వుంది. దీని కళ్ళు "పెన్సిన్‌బాల్సు" అంతవున్నవట. ఇది ఏరకం జలచరమో కనుగొన డానికి శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు.

సంపుటి 8 :: సంచిక 72 | విజయవాడ, సెప్టెంబర్ 12, 1967 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

సిక్కిం సరిహద్దులో తిరిగి చైనా సేనల కాల్పులు

సోమవారం ఉదయం నాథులా వద్ద జరిగిన సంఘటనలో కొందరు భారత సైనికులకు గాయాలు

మంచువల్ల ఆవరోధం కలిగినప్పుడు తప్ప పీకింగ్ బలాలు కాల్పులు సాగిస్తున్నవట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 — నాథులావద్ద సిక్కిం సరిహద్దును పరిరక్షిస్తున్న భారత సేనలపై నేటి ఉదయం చైనీస్ సేనలు కాల్పులు జరిపాయి.

చైనా సాయుధబలాలు మొటమొదట రైఫిల్స్‌ను, మరణాయుధాలను ఉపయోగిం చాయి. తర్వాత వారు మోర్టార్లను, శతఘ్నులను వుపయోగించారు.

భారత సేనలు ఎదురు కాల్పులు సాగించినట్టు ఇక్కడికి అధికారిత్వా చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

కాల్పులలో కొందరు భారత సైనికులకు గాయాలు తగిలాయి. ఇంకా వివరాలు రాలేదు.

మంచుకురుస్తూ ఆకాశం అంధకార మయమై వున్నప్పుడు తప్ప చైనా వారు కాల్పులను కొనసాగిస్తూనే వున్నారు.

[చైనావారే ఇటీవలి వారంలో మూడు సార్లు సరిహద్దును అతిక్రమించి, సిక్కిం భాగంలోకి చొచ్చుకుని వచ్చారు]

చైనీయులు ఇటీవల తమ్మింపు చర్యలను అధికతరం చేశారు.

నాథులావద్ద వారు సరిహద్దును అధిగమించి సిక్కిం భూభాగంలోకి చొచ్చుకొని రావడం ప్రారంభించారు. సెప్టెంబర్ ఏడవ తేదీన దాదాపు 60 మంది చైనా సైనికులు సిక్కిం భూభాగంలో ప్రవేశించి, సంతర్పణకు తలపడ్డారు.

కాగా, సెప్టెంబర్ 9, 10 తేదీలలో కొందరు చైనీస్ సైనికులు మూల నాథులావద్ద సరిహద్దును అతిక్రమించి, సిక్కిం భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి, భారత సైనికులు హెచ్చరికచేయడంతో కొన్ని నిమిషాలు వున్న తర్వాత వెనుకకు వెళ్ళిపోయారు.

దక్షిణ భారత పర్యటన ముగించుకుని ఢిల్లీ తిరిగి వచ్చిన సిక్కిం రాజదంపతులు పాలం విమానాశ్రయంనుంచి రాష్ట్రపతి భవన్‌కు కారులో వెడుతున్న దృశ్యం

పీకింగ్‌లోని బర్మా రాయబారి ఉపసంహరణ

టోక్యో, సెప్టెంబర్ 11 — చైనాలోని బర్మా రాయబారి తమ ప్రతినిధిత్వం నిలుపుదల అమలుపరిచి విన్న రంగూన్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఇటీవలి జపాన్ చైనాలమధ్య దౌత్య సంబంధాలు రాయబార స్థాయిలోకాక డార్జ్ డి అఫేర్ స్థాయిలో నిర్వహింపబడతా యని తెలుస్తున్నది.

పీకింగ్ ప్రతినిధిత్వం రంగూన్‌లోని తన రాయబారిని ఈ వరకే నిలిపివేసుకొన్నది.

మధ్యవర్తికి ప్రతినిధిత్వం అత్యంత కిష్టమైన స్థితులవల్ల దాని ఉద్యోగుల వేతనాలను పెంచేస్థితిలో లేదని ఇండోనేషియా మూడవతరగతి ఉద్యోగుల ప్రాంతీయసంఘం ప్రదర్శన వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ తెలియచేశారు.

"త్రిభాషా సూత్రమే మనకు శరణ్యం"

ప్రత్యామ్నాయవిధానం లేదని వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో శ్రీమతి గాంధి ఉద్ఘాటన

మాతృభాషలకు బోధనా స్థాయిని కల్పించక తప్పదని విద్యామంత్రి డాక్టర్ సేన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— త్రిభాషా సూత్రం అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన పిమ్మటనే రూపొందించబడిందని, మన అవసరాలను తీర్చగల మరొక ప్రత్యామ్నాయ పథకం ఉన్నట్టు తాను భావించడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

అయిదవ వైస్-ఛాన్సలర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ మనం అందరం అవసరమని, అంతవరకు మనం భావించే ఈ త్రిభాషా సూత్రాన్ని ఏవిధంగా మనం ఆచరిం లనేదే మనముందున్న సమస్య అని శ్రీమతి గాంధి అన్నారు. లక్ష్యరహితంగా మనం అస్త వ్యస్త పరిస్థితిని ఎదుర్కొనుండా వుండా లంటే అందుకు ఒక కాలపరిమితిని నిర్ణయించవలసిన అవసరం వుందని ఆమె అన్నారు.

ఇంగ్లీషును వ్యతిరేకించి, మనమంతా ఒక ప్రత్యేక భాషలో విద్యను అభ్యసించినట్లయి తే మనలో వున్నదని అయితే దానివల్ల మనకు గొప్పలాభం కూడా చేకూరిందని శ్రీమతి గాంధి అన్నారు. ఇంగ్లీషు పాముఖ్యతను తోసిరాజనడానికి వీలులేదని ఆమెఅన్నారు. కాని రెండోపక్క న్నుంచికూడా మనం ఆలోచించాలని ఆమె అన్నారు. ఇంగ్లీషు భాష ప్రజలకు సంబంధించినంతవరకు అది సంధాన భాషకాదని ఆమె అన్నారు.

భాషా సమస్య రాజకీయ సమస్యగా మారకుండా చూడవలసిన అవసరం మనమీద వున్నదని ఆమె అన్నారు. ప్రభుత్వం అమలు పరించుతున్న భాషావిధానం ఏ ప్రాంతం ప్రజలపట్ల ఏపక్షపాతి కాదని అవలంబించేది కాదనే విశ్వాసం ప్రజలకు వుందని ఆమె అన్నారు.

దేశంలో విద్యావిధానానికి సంబంధించి, భాషా సమస్యకు సంబంధించి వాదవివాదం చెలరేగిన దృష్ట్యా వైస్-ఛాన్సలర్ల సమావేశం జరగడం ఒక ప్రధానమైన విషయమని ఆమె అన్నారు

ఇటువంటి చర్చ జరగడం అవసరం. వాంఛనీయమని తాను భావిస్తున్నానని ఆమె అన్నారు. ఒక రకంగా ఇది హర్షదాయకమైన విషయం కూడాని శ్రీమతి గాంధి అభిప్రాయపడ్డారు. ఇటువంటి సమస్యలనిస్పోటి పరిస్థితులను స్పష్టంచే ప్రమాద మున్నదని శ్రీమతి గాంధి అన్నారు. కాబట్టి మనం ఈ విషయంలో రెట్టింపు జాగ్రత్త తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ చర్చ హేతుబద్ధంగాను, ఉద్దేశరహితంగాను జరగడం అవసరమని ఆమె అన్నారు.

ప్రపంచంలో ఏ దేశంకూడా తన విద్యావిధానంపట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తపరచడంలేదని ప్రధాని అన్నారు అందువల్ల అన్ని దేశాలలో మార్పులను గూర్చి చర్చ జరుగుతున్నదని ఆమె అన్నారు.

బాగా అభివృద్ధిచెందిన దేశాలలోకూడా విద్యావిధానంమీద ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుందని ఆమె అన్నారు. విద్య జాతిజీవితంలో ప్రధానమైన విషయమనిఆమె అన్నారు. అదిగాక ఇండియా మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నదని కూడా ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు

విద్య నేర్చుకోవాలనే తృష్ణ పెరిగి పోయిందని, ఇది మనముందు ఎన్నో సమస్యలను వుంచుతున్నదని ఆమె అన్నారు.

విద్య మార్పును, అభివృద్ధిని ప్రోత్సహించేదిగా వుండాలని ఆమె అన్నారు. మన సమైక్యతను కూడా పరిరక్షించేదిగా కూడా అది వుండాలని శ్రీమతి గాంధి అన్నారు. మన యువతీ యువకులలో సహనం, హేతుబద్ధమైన దృక్పథాన్ని పెంపొందించేదిగా వుండాలని కూడా ప్రధాని అన్నారు.

ఉదువుకునేవారి సంఖ్యను తగ్గించడానికి వీలులేదు. అయితే మనం విద్యాస్థాయి పడిపోకుండా కూడా చూడాలని ఆమె అన్నారు. ఎలాగైనా మనం ఏవిధంగా సాధించాలి, బోధనాభాష ఏది వుంటే మన మీ లక్ష్యాలను సాధించగలం? జాతీయతాభావాన్ని ఎలా పెంపొందించాలి? బౌద్ధికశక్తులను ఎలా పెంపొందించాలి? సృజనాత్మక శక్తులను ఏవిధంగా పెంపొందించాలి? భాషావిధానాన్ని పరిశీలించేటప్పుడు మనమీ విషయాలన్నిటిని దృష్టికి తీసుకోవాలని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ విషయాలను గురించి ఆలోచించే వారు మాతృభాషకు, విద్యకు మధ్యగల అవినాభావ సంబంధాన్ని గుర్తించగలరని తాను భావిస్తున్నట్టు శ్రీమతి గాంధి అన్నారు.

ఈ విషయాలన్నిటిని దృష్టికి తీసుకున్న పరితంగానే త్రిభాషా సూత్రం రూపొందిం దని ఆమె అన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మరొక విధానం ఉంటుందని తాను అనుకోనని ఆమె అన్నారు.

త్రిగుణసేన్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— ప్రాంతీయ భాషలను యూనివర్సిటీఇలో బోధనాభాషలుగా ప్రవేశపెట్టడం అనివార్యమని, మనకు ఇష్టమున్నా, లేకపోయినా నేడో-రేపో ఈ మార్పు రాకతప్పదని, దీనిని మార్చడానికి వీలులేదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడిక్కడ వ్యక్తంచేశారు.

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఈ ఎండలు చూస్తుంటే మన వూరికి రెండోసారి వేనవి కాలం వచ్చినట్టుంది!"

"రెండోసారి మామిడిపళ్లు కూడా వస్తే బావుండును!"

సిరియా ప్రెసిడెంట్ పదవీచ్యుతి

న్యూయార్క్, సెప్టెంబర్ 11— సిరియన్ ప్రెసిడెంట్ నూరుద్దీన్ అల్-అటాసీని పదవీచ్యుతుని చేసి నిర్బంధంలో వుంచినట్టు విన్న నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రకటించింది.

బహ్యరాజ్యసమితి వర్గాల ద్వారా ఈ సమాచారం అందినట్టు బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ పేర్కొన్నది.

ఈ సంస్థ ఇంకా వివరాలను తెలపలేదు.

శ్రీ అల్-అటాసీ 1966 ఫిబ్రవరి 23 వ తేదీనుంచి సిరియా ప్రెసిడెంటిగా వున్నారు. (ఎ. పి.)

కేరళ బంద్ సందర్భంలో అల్లరులు

కాసర్‌గోడ్‌లో దౌర్జన్య చర్యలకు దిగిన గుంపుపై పోలీసులు జరిపిన కాల్పులలో ఒకవ్యక్తి మృతి

ప్రతిపక్షాల ఆధ్వర్యంలో అస్సాంలో కూడా బంద్ అమలు

తిరువేంద్రం, సెప్టెంబర్ 11— కేరళబంద్ సందర్భంగా కాసర్‌గోడ్‌లో జరిగిన సంఘటనలలో హింసాత్మక చర్యలకు పూనుకొన్న ప్రజాసమూహంపై పోలీసులు కాల్పులు జరిపారని, ఈ కాల్పులలో ఒకవ్యక్తి మరణించాడని మరొక వ్యక్తి గాయపడ్డాడని ఇక్కడికి అధికారిత్వా వార్తలు అందాయి.

పోలీసులపై ఈ ప్రజాసమూహం దాడిచేసి, పోలీసు జీపుకు నిప్పంటించినప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఈ వార్తలు తెలుపుతున్నాయి. ఈ సంఘటన తర్వాత కాసర్‌గోడ్ ప్రాంతంలో 144వ సెక్షన్‌ను అమలుచేసినట్టు కూడా వార్తలు అందాయి.

అస్సాంలో ఏడు జిల్లాలలో "అస్సాం బంద్" జరిగింది. అస్సాం రాష్ట్రంలో ఈ "బంద్" ప్రశాంతంగానే జరిగడం గమనార్హం.

కేరళ బంద్‌ను అమలుచేయవలసిందిగా యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని తిరువేంద్రంలోని అన్ని దుకాణాలను, హోటళ్ళను, కూరగాయల మార్కెట్లను నేడు మూసివేశారు.

మలబారు అంతటా పౌరజీవితం స్తంభించిపోయింది. మావూరులోని రేయాన్స్ ఫ్యాక్టరీలోని ఇరువర్గాల కార్మికులు కొట్లాడుకొన్నందున అనేకమంది గాయపడ్డారు.

ఈ బంద్ దృష్ట్యా తిరువేంద్రంలో కేరళ ప్రభుత్వం అసెంబ్లీ మూసివేశారు.

తంతి, తపాలా శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయం మూసివేయబడినవి.

పౌరజీవితం స్తంభన

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర ప్రభుత్వం కార్యాలయాలు అనేకం మూసివుంచడంతో మలబార్ అంతటా పౌరజీవితం స్తంభించిపోయింది.

రోడ్లమీద వాహనాల రాకపోకలు లేవు. అనేక రైళ్ళను రద్దు చేయడమూ, మరి అనేక రైళ్ళను ఆలస్యం ప్రదర్శకులు పికెటింగ్ చేయడమూ జరిగింది.

పెరియార్ ఎక్స్‌ప్రెస్, హెడ్ పోస్టు ఆఫీసు, అలిండియా రేడియోలపై "మెరాప్" లు అమలుచేశారు. కాని, అనేకమంది ఉద్యోగులు ఈ కార్యాలయాలకి ఇదివరకే ప్రవేశించి వుండడంతో ఈ కార్యాలయాలు యథాప్రకారం పని చేశాయి.

మధ్యమార్గంలో అటకాయించడాలు జరుగకుండునే ఉద్దేశ్యంతో తిరువేంద్రంనుంచి రైళ్ళు వెళ్ళడాన్ని నేటి ఉదయం 7.45 గంటలనుంచి రైల్వే అధికారులు ఆపు చేశారు.

క్విలాన్ నుంచి బయలుదేరిన క్విలాన్-తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్‌ను ఎరవూర్‌లో కొంతమంది వ్యక్తులు పికెటింగ్ చేశారు. ఈ ట్రెయిన్‌ను క్విలాన్‌కు తిరిగి మళ్ళించారు

కాలికట్‌లో అధికార వర్గాల ప్రతినిధి ఒకరు వార్తాకారులతో మాట్లాడుతూ, పికెటింగ్‌ల వల్ల కాలికట్ ఆలిండియా రేడియో కేంద్రం నుంచి ప్రసారాలను ఆపు చేయబోయామని తెలిపారు.

హెడ్‌పోస్టాఫీసు ఉద్యోగులలో 40 శాతం మంది మాత్రమే పనులకి వచ్చారని తపాలా శాఖ అధికారులు తెలిపారు.

"బంద్" మొదలయిన తర్వాత కొంత మంది ఉద్యోగులు ఆఫీసులకి రావడానికి ప్రయత్నించారు కాని వారిని లోనికి వెళ్ళనుండా అటకాయించడం జరిగింది.

25 వేల బోసర్ అరికల్స్ బట్వాడాకాక హెడ్‌పోస్టు ఆఫీసులో నిల్వవుండిపోయాయి.

రోడ్లమీద వైకిళ్ళను, వైకిళ్ళ రిక్షాలను నడవనివ్వడం లేదు వైకిళ్ళ పైర్లను కోసివేసిన అనేక సంఘటనలు సంభవించాయి.

"రాజ్‌భవన్"ను పికెటింగ్ చేయాలన్న తన నిర్ణయాన్ని యునైటెడ్ ఫ్రంట్ కార్యాచరణ సమితి ఉపసంహరించుకొన్నది. నేటి ఉదయం ఆరు గంటలనుంచి పొద్దుగ్రుంకు ఆరు గంటలవరకు ఇమ్మనుపు వడనిరాదని కేరళ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నిర్ణయించుకొన్నందున నేడు ఒక్క బస్సూ తిరుగాడలేదు. కేరళకు విమానాల రాకపోకలను నిలిపివేయాలని ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ నిర్ణయించుకొన్నది.

ఓడరేవు పట్టణాలైన కొచ్చిన్, మటన్‌చేరి ఎగుమతులలో వ్యాపార, వాణిజ్యాలు స్తంభించిపోయాయి.

కొచ్చిన్ రేవులోని ఆఫీసులు "పెక్లెటన్ నిర్బంధి"తో నిలిచాయి

రాష్ట్ర వాటర్ ట్రాన్స్‌పోర్టు శాఖకు చెందిన పడవలు నేడు రాకపోకలు సాగించలేదు.

దక్షిణ రైల్వేకు చెందిన బ్రాడ్‌గేజ్ సెక్షన్‌లో కొచ్చిన హార్బర్, షోరానూర్ జంక్షన్‌లమధ్య రైళ్ళు, మీటర్‌గేజ్ సెక్షన్‌లో ఎర్నాకులం జంక్షన్, తిరువేంద్రం మధ్య రైళ్ళు నిర్జీవ కాలంకంటె అలక్ష్యంగా తిరుగాడుతున్నాయి.

అరుణ ఎకానాలను ధరించిన పదిమంది అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు

(మిగతా 2 వ పేజీలో)

చంద్రమండలానికి సురక్షితంగా సర్వేయర్-5 చేరిక

దిగిన తర్వాత 75 నిమిషాలకు అద్భుత చిత్రాలను పంపడం ప్రారంభించిందట

వవడేనా (కాలిఫోర్నియా), సెప్టెంబర్ 11— సర్వేయర్-5 వ్యోమనౌక నిన్న సురక్షితంగా చంద్రగోళంమీద దిగినట్టు తెలుస్తున్నది. మొదట్లో వ్యోమనౌక వాల్వ్‌కు రంధ్రం పడినందువల్ల దీని ప్రయోగం విజయవంతం కాదని శాస్త్రవేత్తలు భయపడ్డారు.

"మనం చంద్రగోళంమీద వున్నాము" అని తెలిపే బ్రోషర్లు లేబొరేటరి ప్రతినిధి ఒకరు అన్నట్టు గ్రౌండ్ కంట్రోల్స్ హ్యూస్టన్ ప్రకటించారు

వ్యోమనౌక చంద్రగోళంమీద దిగిన 75 నిమిషాల అనంతరం గోళం ఉపరితలానికి సంబంధించిన అద్భుతమైన ఫొటోలను భూమిమీదికి పంపడం ప్రారంభించింది

బ్రోషర్లన్ లేబొరేటరీ అధికారులు ఫొటోలు స్పష్టంగా వివరాలతో కూడి వున్నట్టు చెప్పారు. ప్రయాణంలో కొన్ని చిక్కులు ఏర్పడినప్పటి వ్యోమనౌక గోళంమీద తిరిగిన తరువాతమామూలుగా పనిచేస్తున్నట్టు వారు చెప్పారు.

సర్వేయర్-5 ప్రధానంగా తన పుట్టి ఫొటోలను భూమికి పంపింది తరువాత ఫొటోలు చంద్రగోళంలోని లోయలు, కొండలు మొదలైన వివరాలను పంపుతుంది అన్నారు.

సర్వేయర్ 5 పంపిన ఫొటోలలోని సంక్లిష్టవివరాలం ఇంతకు ముందు సర్వేయర్స్ నౌకలు పంపిన ఫొటోలలో ఉన్నట్టు మాదిరిగానే ఉన్నట్టు అమెరికన్ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

భూమినుంచి పంపిన ఆదేశాలను సర్వేయర్ అందుకున్నట్టు శాస్త్రవేత్తలు చెప్పారు. ప్రస్తుతం ఎటువంటి సమస్యలు లేనట్టు కన్పించుతున్నదని ఒక ప్రతినిధి అన్నారు.

చంద్రమండలం మీద దిగేటప్పుడు వ్యోమనౌక సెకండ్‌కు 12 అడుగుల వేగంతో ఉన్నట్టు అయన అన్నారు. వ్యోమనౌక పంపుతూ వున్న ప్రదేశంమీద దిగిందా లేక నౌకే పంగిందా అనే విషయం స్పష్టం కాలేదని ఆయన అన్నారు.

చంద్రమండలం ఉపరితలం ఎలా వుంటుందో అనే విషయాన్ని తెలుసుకోడానికి వ్యోమనౌక కెమిస్ట్రీ, కిటరసాయనిక శాస్త్రపరీక్షలతో కూడిన పంని, సుఉపయోగించుకుంటున్నట్టు అయన చెప్పారు.

ప్రయోగం విజయవంతమైతే భవిష్యత్తులో చంద్రమండలానికి వెళ్ళే అమెరికా వ్యోమగాములకు ఈ సమాచారం ఎంతో ఉపయోగకరంగా ఉండగలదని అయన అన్నారు.

"సిక్కిం భవిష్యత్తు భారతదేశంతో ముడివడి ఉంది"

చోగ్యాల్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— "సిక్కిం భవిష్యత్తు భారతదేశంతో ముడివడి ఉన్నదని సిక్కిం చోగ్యాల్ శ్రీ పాల్డెన్ థొండప్ నామ్‌గ్యాల్ నేడిక్కడ అన్నారు.

ఇండియాలో 15 రోజులపాటు అధికార పర్యటన చేసిన అనంతరం గాంగ్‌టక్‌కు బయలుదేరే సందర్భంలో పాలం విమానాశ్రయంలో మాట్లాడుతూ, "మన మధ్యగల సంబంధాలు ముందుముందు ఇంకా ఎక్కువ దృఢతరం కాగలవని" చోగ్యాల్ అన్నారు

ఆయన భార్య గ్యాల్మో ఇండియాలో మరికొన్ని రోజులపాటు వుంటారు. రాజధానిలో ఒక ప్రయివేటు హోటల్‌లో ఆమె వుంటారని తెలుస్తున్నది.

పాలం విమానాశ్రయంలో సిక్కిం చోగ్యాల్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, పదోంగగాల రిప్యూటీమంత్రి శ్రీ సురేందర్ పాల్, సమాచార శాఖ రిప్యూటీ మంత్రి శ్రీమతి నందినీ సత్పతి, కామినెట్ సెక్రటరీ శ్రీ డి. ఎస్. జోషి, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ ప్రభృతులు వీడ్కోలు చెప్పారు.

రాష్ట్రపతి తరపున ఆయన వైదిక కార్యదర్శి చోగ్యాల్‌కు వీడ్కోలు చెప్పారు.

వారివర్షాలవల్లమధ్య లంకత్తాలోను, దక్షిణ కలకత్తాలోను రెండు ఇళ్ళు కూలిపోగా ఆరుగురు గాయపడినట్టు కలకత్తా వార్త.

పెన్నార్ డెల్టాలో లక్ష ఎకరాలలో పంటల నష్టం

నీటిసరఫరాకు చర్యలు గైకొనాలని ముఖ్యమంత్రికి శ్రీ కొండయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 11— నెల్లూరుజిల్లాలో పెన్నార్ డెల్టాలో లక్ష ఎకరాలకు తగినంత నీరు పారుదల కావడంలేదని కనీస వేతనాల సంఘం చైర్మన్ శ్రీ జి. సి. కొండయ్య నేడు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

పెన్నార్ డెల్టాలో వున్న రెండు లక్షల ఎకరాలలోను లక్ష ఎకరాలలో పంటలు నాశనమైపోతున్నాయని. ఈ పంటలు పాడైపోకుండా వుండాలంటే తుంగభద్ర నుంచి కాని, కె.సి. కాల్వనుంచి కాని పెన్నార్‌కు నీటినివిడుదలచేయాలని శ్రీ కొండయ్య విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండయ్య చేసిన మూడవపై పనులితమైన తర్యలను వెంటనే గైకొంటానని ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

1967 సెప్టెంబర్ 12 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ నవమి
వర్జ్యం: రా॥ 9.51 దుర్ముహూర్తం: రా॥ 9.57
దుర్ముహూర్తం: రా॥ 8.24 నుంచి 9.57 వరకు

1967 సెప్టెంబర్ 13 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
భాద్రపద శుద్ధ దశమి
దశమి రా॥ 9.43 పూర్వాషాఢ: రా॥ 9.32
వర్జ్యం: ఉ॥ 7.28 నుంచి 8.58 వరకు
.. తె॥ 5.38 .. ...

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

జల ప్రళయం

అయితే అనావృష్టి, కాకపోతే అతివృష్టి. కురవకపోతే అసలు కురవకపోవడం, కురిసే ప్రళయసదృశంగా కురవడం. రెంటిలో ఏదో ఒకటి ఏటేటా మన దేశానికి తప్పడం లేదు.

కడచిన రెండేళ్ళుగా అనావృష్టితో యావద్భారత దేశం సంతప్తమైపోయింది. కొన్ని రాష్ట్రాలు ఇటీవలి కాలంలో కనినిని ఎరుగనంతటి క్షామబాధకు లోనైనాయి. వానచినుకు పడితే చాలునని ప్రజలు పరితపించిపోయారు.

ప్రకృతి దయించి వానలు సమృద్ధిగానే కురిశాయి. ఈ ఏడాదితో కష్టాలు గట్టెక్కినట్టే నని సంతోషిస్తుండగా, అతివృష్టి మొదలైంది. ఉత్తర భారతంలో పంజాబ్ రాష్ట్రాలకు రాష్ట్రాలు జలార్ణవాలై పోయాయి.

కడచిన వారంలో ఒక మోస్తరుగా వరదలు వచ్చాయి. అవి అక్కడితో సర్దుకుంటాయని ఆశించడం కూడా జరిగింది. కాని, వర్షాలు మరింతగా కురిసి వరసగా ఉత్తరభారత నదులన్నీ మహోధృతంగా పొంగి ముంచెత్తివేశాయి.

రాజస్థాన్, యు. పి. బీహారులలో ఎన్ని లక్షల ఎకరాలలో పక్వానికి వస్తున్న పంట గంగపాలైందో చెప్పలేము. ఎన్నివేల గ్రామాలు మునిగిపోయినవో, ఎన్ని లక్షల మంది ప్రజలు నిరాశ్రయులై అరచేతప్రాణాలు పట్టుకుని బ్రతుకుతున్నారో తలచుకుంటేనే ఒడలు జలదరిస్తుంది. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 125 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు.

అన్నిటిలోకి ఉత్తరప్రదేశ్ వివరీతంగా నష్టపడింది. గంగ యమున, గండక్ మొదలైన నదులు పొంగాయి. అలహాబాదు వారణాసి వంటి పెద్ద నగరాలలోకి కూడా వరద నీరు ప్రవేశించి భయానక పరిస్థితి ఏర్పడింది. మొత్తం 54 జిల్లాలలో 35 జిల్లాలకు వరద కాటికి తగిలి 27 లక్షల ఎకరాల నీటిలో మునిగిపోయినట్టు, 15 లక్షలమందికి నష్టం వాటిలినట్టు అధికార వార్తలను బట్టి తెలుస్తున్నది.

ముఖ్యంగా పెద్ద నష్టానికి కారణమైంది భాక్రనాంగల్ డామ్‌కు పడిన పెద్ద గండి. అది ఇంకా విస్తరిస్తూ, పూడ్చడం మానవశక్తికి అతీతంగా కనిపిస్తున్నదట! నైనిటాల్, పీలిభిత్, బారెల్లీ, షాజహాన్‌పూర్ జిల్లాలు ఈ డామ్ నీటికి విశేష నష్టం పొందాయి. ఇటీవలనే ఎంతో ఖర్చుచేసి నిర్మించిన ఈ డామ్‌కు ఎందువల్ల గండిపడిందో ఆశ్చర్యం.

ఏమైనా, అనావృష్టి నుంచివలెనే, అతివృష్టినుంచి కూడా ప్రజలకు రక్షణ లేకుండా పోవడం అత్యంత బాధాకరం. ప్రకృతి ఆగ్రహిస్తే మానవుడు చేయగలిగింది లేకపోవచ్చు. కాని, మానవ ప్రయత్నం లోపంకూడా కొంత లేకపోలేదు.

మొదటినుంచి మనం దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించివుంటే కడచిన రెండేళ్ళ అనావృష్టి ఇంతగా మనలను బాధించేదికాదు. భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులపై చూపిన శ్రద్ధ మైనర్ ఇరిగేషన్‌పట్ల మనం చూపలేదు. ఎక్కడికక్కడ గొట్టపు బావులు, పంపునెట్లు మొదలైనవాటిని మనం ఏర్పరచుకుని వున్నట్టయితే పంటచేలు ఇంతగా ఎసపడి వుండేవి కావు.

కాగా, అదేవిధంగా అతివృష్టి బెడదను ఎదుర్కొనడానికి కూడా మనం చేసింది చాలా స్వల్పం. ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుంటే కోస్తా జిల్లాలలో వరదలు వచ్చినప్పుడెలా కాలేర్లు, బండ్ మీదు మొదలైనవి పొంగినప్పుడెల్లా ఎంతెంత నష్టం వాటిల్లుతున్నదో మనకు తెలిసిందే. ఇప్పటికీ వాటి ప్రమాదనివారణకు సమగ్ర ప్రయత్నాలు జరగకపోవడం శోచనీయంగా కనబడదు. ఇదే పరిస్థితి దేశంలో పెక్కు ప్రాంతాలలో కొనసాగుతున్నది.

దేశానికి ప్రాణావసరమైన వ్యవసాయాన్ని నిర్లక్ష్యంచేసి మనం సాధించగల పురోభివృద్ధిలేదు. వ్యవసాయానికి ముఖ్యమైన నీరు తక్కువైనా బాధే. ఎక్కువైనా బాధే. ఆ నీటిని మన అదుపు, ఆజ్ఞలలో వుంచుకొనడానికి మనం చేసే ప్రయత్నాలమీదనే మనదేశ సౌభాగ్యం ఆధారపడివుంది. మిగతా అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఒకఎత్తు, మన వ్యవసాయ రంగం ఒక్కటీ ఒకఎత్తు. ఈ దృష్టితో మన ప్రణాళికా బద్ధకృషి కొనసాగనంతవరకు మనం ప్రస్తుతపు విషమస్థితి నుంచి — ఒకసారి అనావృష్టి, మరొకసారి అతివృష్టి నుంచి — బయటపడలేము.

వెనుకబడిన తరగతులు

ఒకప్పుడు హిందూ సమాజంలో వర్ణవ్యవస్థ సమరసీయమేనేమో. మనకు తెలియదు కాని, చారిత్రకంగా మనకు తెలిసినంతవరకు అది సమాజానికి హానికరంగానే పరిణమిస్తూ పోయింది. ఎంత హానికరమో అంతగా వర్ధిల్లుతూ వచ్చింది కూడా.

బుద్ధుని కాలంనుంచి శతాబ్దాల తరబడి వర్ణవ్యవస్థను రూపుమాపడానికి జరిగిన ప్రయత్నాలన్నీ దాదాపుగా నిష్ఫలమైపోయాయి కాగా, మొదట చతుర్వర్ణాలతో ఏర్పడిన సమాజవ్యవస్థ కులాలతో, ఉపకులాలలో శతవిధాలుగా విచ్ఛిన్నమై పోయింది. ఎంతో కాలంగా, ఎన్నో విధాలుగా మన జాతి దెబ్బతిని పోవడానికి కుల వ్యవస్థ కారణమైందన డంలో సందేహం లేదు.

ఈనాడు కుల వ్యవస్థను నిర్మూలించడానికి, కులతత్వాన్ని రూపు మాపడానికి మరొక మహాప్రయత్నం జరుగుతున్నది. కాని, ఎంత తీవ్ర ప్రయత్నం జరుగుతున్నదో దానికి అంత తీవ్ర ప్రతిఘటన కూడా వస్తున్నది.

షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు మొదలైన పేర్లతో ప్రభుత్వాలు కూడా కుల వ్యవస్థను శాశ్వతం చేయడానికి యత్నిస్తున్నట్టు ఒక విమర్శ కూడా వున్నది. మొన్న హైదరాబాదులో వెనుకబడిన తరగతుల అఖిలభారత సమాఖ్య వార్షిక సమావేశంలో ఉపరాష్ట్రపతి ఈ విషయాన్ని ప్రస్తావించారు కూడా. వెనుకబడిన తనాన్ని నిర్ణయించడానికి కులాన్ని ప్రాతిపదికగా చేసుకోరాదని, ఆర్థిక స్థితిగతులే ఆధారంగా నిర్ణయం జరగాలని శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటించారు.

నిజమే మరి. ఇది కాదనడానికి వీలు లేదే. ఆర్థికంగా వెనుకబడినవారు అన్ని కులాలలోను కానవస్తారు కుల విభేదానికి తావివ్వకుండా వారందరి సముద్ధరణకు ఏకోన్ముఖ ప్రయత్నం జరగవలసిందే.

కాని, ఇక్కడ మరొక విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవలసివుంది. హిందూ సమాజంలో కొన్ని కొన్ని వర్గాలవారు యుగయుగాలుగా తక్కువ కులాలుగా పరిగణింపబడుతూ హీనమైన జీవితం వెళ్ళదీస్తున్నారు. వారిని అగ్రకులాలవారు ఘోరమైన అత్యాచారాలకు, అన్యాయాలకు గురిచేశారు. ఇప్పుడు ఆ వర్గాలవారు తమకు న్యాయం జరగాలని తమకు ఇతరులతో సమానమైన హక్కులు లభించాలని ఆందోళన చేయడంలో ఆశ్చర్యం లేదు.

అయితే, ఈ ఆందోళన తీవ్రవాదంగా పరిణమించనంతవరకు బాగానే వుంటుంది. వెనుకబడిన తరగతులకు సాంఘికంగా, ఆర్థికంగా న్యాయం జరగవలసిందే; సమానమైన హక్కులు లభించవలసిందే. కాని, వెనుకబడిన తరగతులవారు తమ కిప్పుడు లభిస్తున్న అదనపు అవకాశాలు, ప్రయోజనాల కోసం శాశ్వతంగా వెనుకబడి వుండాలనే మనస్తత్వాన్ని పెంపొందించుకుంటే మాత్రం అది సమర్థింపదగిందికాదు. వెనుకబడి వుండడమే ఒక ఘనతగా కొన్ని వర్గాలవారు "మా కులాన్ని జాబితాలో చేర్చండి; మా కులాన్ని చేర్చండి" అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నారు. దీనినుంచి వారు సాధ్యమైనంత త్వరగా బయటపడడానికి ప్రయత్నించాలి. కులాల ప్రాతిపదికపై కాక, వ్యక్తి అర్హతను బట్టి అవకాశాలను కల్పించే నీతికి ఎదిగినప్పుడే మన సమాజం పర్వతోముఖాభివృద్ధిని సాధించుకోగలదు.

ప్రపంచ రాజకీయాలు

బ్రిటిష్ మంత్రివర్గ పునర్నిర్మాణంలో ఆంతర్యం

బ్రిటిష్ మంత్రివర్గంలో ప్రధాని విల్సన్ మొన్న తీవ్రమైన మార్పులు చేశారు. కొందరు మంత్రులకు కొత్త శాఖలిచ్చారు. పాతవారిని కొందరిని తొలగించారు కొందరికి అల్పత్వాన్నీ, లేకపోయిన ప్రమోషను యివ్వడంది. కల్లాగన్, జార్జి బ్రౌన్ క్రాస్మన్ అలాగే వున్నారు. వారి శాఖలు కూడా మారలేదు.

మొదట హెర్బర్ట్ బ్రాడెన్‌కు కమ్యూనియర్ కెలివిజన్ శాఖ అప్పగించబడుతుందని అందరూ అనుకున్నారు. కాని అయనకు అప్పగించబడలేదు. శ్రీ డగ్లస్ హే విల్సన్ వర్గానికి చెందినవాడు కాదు. అయిన విజాయితీపరుడు. ఒక మాట అంటే దానికోసం పాకులాడేవాడు. అయితే ఈ గుణాలు విల్సన్‌కు అక్కరలేదు.

పైగా, కామన్ మార్కెట్‌లో చేరితేనే బ్రిటన్ ఆర్థిక చిక్కులన్నీ తీరిపోతాయన్న నమ్మకం అయనకు లేదు. అందువల్ల ఈ కొత్త మంత్రివర్గంలో అయన మరీ ఎక్కాకి అయిపోయే ప్రమాదం వుంది ఎందువల్లనంటే, దానిలో చాలామంది అవకాశవాదులు. విల్సన్‌కు వ్యక్తిగతంగా పనిచేసేవారు.

ఇక శ్రీ ఆర్థర్ బాటమ్లీకి కామన్‌వెల్త్ వ్యవహారాల శాఖకు బదులు సముద్రాంతర అభివృద్ధి శాఖ యివ్వబడింది. ఎందువలనంటే అయనను వెంటనే వదిలించుకోవడం విల్సన్‌కు సాధ్యంకాదు. అందువల్ల. అయనను కొంతకాలం తక్కువ సమస్యలుగల శాఖలో వుంచాలని విల్సన్ వుద్దేశం. సముద్రాంతర అభివృద్ధి శాఖ అనేది కొత్తగా ఆవిర్భవించినది.

ఇక మిగిలిన మార్పులు అంత ముఖ్యమైనవి కావు విద్యా శాఖ నుంచి క్రాస్‌లాండ్‌ను మార్చివేశారు అయన విద్యామంత్రిగా వున్నప్పుడు పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. అయనకు వాణిజ్య శాఖను అప్పగించారు. అయన స్థానంలో విద్యామంత్రిగా గార్డన్‌వాకర్ నియమించబడ్డారు.

ఇక కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రిగా జార్జి థామ్సన్ నియమించబడ్డారు. ఆర్థిక శాఖను మొదట జార్జి బ్రౌన్‌కు యిచ్చారు. అయన బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను చక్కబరచగలడని భావించబడింది. కాని, ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది" ఆర్థిక శాఖకు శ్రీ పీటర్‌షానిర్‌ను నియమించారు. అయన



విల్సన్ చేతిలో కీలుబొమ్మ అయివల్లనే. "ఎకనమిస్ట్" అయిన కేవలం పెరిపోస్ట్ పదవులకు జవాబు చెప్పడానికేనని అయన విల్సన్ వద్ద వాగ్దానం చేసే సూత్రధారుడుగా మాత్రమే వ్యవహరించగలడని పేర్కొన్నది. ఎందువల్ల నంటే దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రధానాధికారం విల్సన్ కే వుంటుందని పేర్కొనబడింది.

ఆర్థిక మాంత్రికుడు

తాను ఆర్థిక మాంత్రికుడినని విల్సన్ భావిస్తున్నాడు. అందువల్ల, బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దారుచేసే బాధ్యతను అయన తనపైనే వేసుకుంటున్నాడు ఇందువల్ల ప్రధానిగా తన సామర్థ్యానికి పరీక్ష అయిన ప్రమాదాన్ని తెచ్చుకుంటున్నాడు. ఎందువలనంటే, ఆర్థిక వ్యవస్థను చక్కబరచే బాధ్యతను అయన ప్రత్యక్షంగా తీసుకున్నందువల్ల ఇక ఆర్థికశాఖ పై వల్యాలకు యాన "బలిపశువు" ను చూపించలేదు. ఎవరిపైనా బాధ్యతను మోపలేడు. అన్నింటికీ తానే స్వయంగా బాధ్యుడు కావాలి.

కాగా, ఆర్థికశాఖ ప్రధాన బాధ్యతను విల్సన్ స్వయంగా తీసుకొనడంలో ఏమైనా విశేషంవున్నదా? పోతే అయనకు ఇలాంటి "పోస్ట్" చేయడం మామూలే కాబట్టి ఇది అలాంటి వాటిలో భాగమేనా? అన్న విషయాలను మనం పరిశీలించాలి. కాని, ఏదో మనస్సులో పెట్టుకునే విల్సన్ ఈ విధంగా మంత్రివర్గ పునర్నిర్మాణం చేశాడని, కాని ఆ "ఏకో" ఏమిటో తెలుసుకోవడం మాత్రం తన తరం కాదని ఒక లేబర్ పార్లమెంటు సభ్యుడన్నాడు.

ఇందులో ఒక తమాషాకూడా వుంది. ప్రధాన మంత్రులకు తాము చేయవలసింది ఏమీ కనిపించనప్పుడు ఇలాంటి "స్టంట్లు" చేసి ఎలాగోలా ఇప్పటికీ తమచేతిలోనే కలదని చెప్పుకొనడం మామూలే. దేశంలోని నిరుద్యోగం మొదలైన ముఖ్య సమస్యల నుంచి ప్రజల దృష్టులను మళ్ళించడానికి మంత్రివర్గంలో మార్పులు కంటె అతకంటే సులభమైనది లేదు.

మొత్తంమీద విల్సన్ విధానాలపై త్వరలో జరుగనున్న లేబర్ యూనియన్ కాంగ్రెసు మహాసభలో తీవ్ర విమర్శలు తప్పవు అలాంటి పరిస్థితులలో అయన సహజంగా లేకొందరు కొత్త ప్రధాని కావాలన్న ఆందోళనను లేవదీయవచ్చు నాంటారు.

విల్సన్ ఉద్దేశ్య మేమంటే, తనకు ప్రత్యామ్నాయ ప్రధాని కనుచూపుమేరలో లేకపోగా వున్నారు: కల్లాగన్, జార్జ్ బ్రౌన్. అందువల్లనే, వారిని కూడా తనతో వాటే విల్సన్ నడిపిస్తున్నాడు. అంటే తాను మునిగితే వారుకూడా ముక్కగేట్టు అయిన జాగ్రత్తపడుతున్నాడు

అయితే, వీరిద్దరుకూడా విల్సన్‌కు పరిహాసగా గలిగిన వారు కారు.

పోతే పార్టీలోని వామపక్షవాదులలో అగ్రగణ్యుడైన శ్రీ మైకేల్‌ఫుట్ ప్రధాని కావడం అవసరం. కాగా విల్సన్ తన ఎత్తుగడలను పొగంచడానికి పూర్తిగా అవకాశాలున్నాయి. ఈ ఎత్తుగడలను అయిన 1970 లో జరిగే జనరల్ ఎన్నికల వరకు నిరాటంకంగా సాగించగలడు.

రాష్ట్రపతి ఎన్నిక వివాదం

సెప్టెంబర్ 29 వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 — రాష్ట్రపతిగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఎన్నికను సవాలు చేస్తూ పార్లమెంటు సభ్యుడు శ్రీ దాజీరావు పటేల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణను సెప్టెంబర్ 29 వ తేదీన ప్రారంభించడానికి వేసు సుప్రీంకోర్టు నిశ్చయించింది.

రాష్ట్రపతి ఎన్నికట్లను లెక్కించడంలో పొరపాట్లు జరిగినవన్న విషయాన్ని పేర్కొంటూ పిటిషనర్ దాఖలుచేసిన అర్జీని కోర్టు తిరస్కరించింది.

తాను భారతపౌరుడనని చెప్పడానికి అధారాలు లేవని పిటిషనరు చేసిన ఆరోపణకు బదులిస్తూ డాక్టర్ హుస్సేన్ కోర్టుకు ఒక అఫిడవిట్ దాఖలుచేశారు.

రేఖాగణితం-వాస్తవ జీవితం

హైదరాబాద్, సెప్టెంబర్ 11 — రేఖాగణితంలోని సూత్రాలు వాస్తవ జీవితంలో లాభించవని రెవిన్యూ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు గ్రహించారు

హైదరాబాద్ ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ ఎస్టేట్స్ అధ్యక్షుడు వ్యాఖ్యానం చేస్తూ రేఖాగణితంలోని ప్రాథమిక సూత్రం-రెండు బిందువుల మధ్యవుండే అతి తక్కువ దూరం సమాంతర రేఖ-అన్నది వాస్తవ జీవితంలో ఎలా రాదన్నాడు.

అయిన ఇంజనీరింగ్ సహకారంగా కొద్దికాలం పనిచేశాడు.

ఇండో-పాక్ సరిహద్దు అధికారుల సమావేశం

జలాయిగురి, సెప్టెంబర్ 11 — ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు ఉన్నతాధికారులు క్రిందటి శుక్రవారంనాడు పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్‌లో సమావేశమై, సరిహద్దు అతిక్రమణలను విచారించడానికి తీసుకొనదగు చర్యల గురించి చర్చించారు.

సరిహద్దు ప్రాంతాలలో బందిపోటు దొంగలపై, అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలను గైకొనాలని ఈ సమావేశం నిశ్చయించింది. ఇండియా తరఫున సరిహద్దు భద్రతాదళం ప్రాంతీయ పై నికాధికారి శ్రీ ఎస్. పి. పారీ ఉత్తరాంగం పనైనికాధికారి శ్రీ ఎస్. బి. సేన్ ఈ సమావేశానికి హాజరైనారు.

పాక్ పాలకులు ఇచ్చిన సలహాను అనుసరించి అస్సాంలోయలోని జిల్లాలలో నేడు "బంద్" అమలు అయింది.

అయితే కొండ ప్రాంతాలలో ఈ బంద్ జరగకపోవడం గమనార్హం. ఇందుకు కారణం ఇక్కడి బహుళప్రచారంలో వున్న అఖిలపక్ష కొండజనులకు కానవచ్చే ఈ "బంద్"ను బలపర్చకపోవడమే.

రాష్ట్ర రాజధాని షిల్లాంగ్‌లో పొంగింతం పాక్షికంగా జరిగిపోయింది ఇక్కడి వ్యాపారసంస్థలు విద్యా సంస్థలు, సినిమా హాల్ బజారులు స్వచ్ఛందంగా మూసివేశాయి, షిల్లాంగ్‌లోను, ఎరిపరి ప్రాంతాలలోను బస్సులు యథాప్రకారం నడుస్తున్నాయి.

పీడు జిలాలలోను "బంద్" ప్రశాంతంగా జరిగినట్టు ఇక్కడకు వార్తలు అందాయి.

గౌహతిలో

గౌహతిలో మామూలు కార్యకలాపాలు స్థంభించిపోయాయి.

దుకాణాలను వ్యాపార సంస్థలను మూసివేశారు. రోడ్లపై వాహనాల రాకపోకలు జరుగలేదు

అతివాద కమ్యూనిస్టు కార్యకర్తకు గాయాలు

కాలికట్, సెప్టెంబర్ 11— ఇక్కడికి సమీపంలో వున్న మంకవులో పోస్టాఫీసు వద్ద జరిగి సంఘటనలో అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త ఒకడు గాయపడ్డాడు.

ఇక్కడికి సమీపంలో వున్న వంకాయి వద్ద ఇరువర్గాల కార్మికులమధ్య జరిగిన సంఘర్షణలో కవినం ముగ్గురు వ్యక్తులైనా గాయపడి వుంటారు.

పోలీసు కాల్పుల సంఘటన వివరాలు

కాలికట్, సెప్టెంబర్ 11 — కావర్ గోడౌన్‌లో ఒక పోలీసు ఉన్నతాధికారి పేరు పిటిఐ, ఆఫీసుకు ఫోనుచేసి పోలీసు కాల్పుల సంఘటన వివరాలను తెలిపుతూ జేరాయ.

"బంద్"ను బలపరుస్తున్నవారు, ఆందోళనకారులు మర్దనలకు దిగడంతో పరిస్థితి విషమించింది. ఈ ప్రదేశానికి పోలీసులు హుటాహుటిన వెళ్ళారని. ప్రశాంతంగా ఎవరికీ ఎక్కువ వెళ్ళిపోండి అని ప్రజలను పోలీసులు కోరారని. కాని, ప్రజలు తిరస్కరించడంతో పోలీసులు మొట్ట మొదట లాఠీచార్జి జరిపి తర్వాత బాష్పవాయువును ప్రయోగించారని ఆ అధికారి వివరించాడు.

అయినా వజలు చెదరిపోక పోలీసులపై రాళ్లు దుష్పరం వంటి హింసాత్మక చర్యలను ప్రారంభించారని. ఇందువల్ల అనేకమంది పోలీసు అధికారులకు మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్. టి. యు. సి. కార్మికుల మధ్య జరిగిన సంఘర్షణలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు, మరికొంత మంది స్వల్పంగా గాయపడ్డారు.

ఐ. ఎన్. టి. యు. సి అధ్వర్యంలోని క్యాంటీన్‌ను మూసివేయించడానికి ప్రయత్నించడంతో ఈ సంఘర్షణ జరిగింది.

పోలీసుల రంగంలోకి ప్రవేశించడంతో ఈ కార్మికులు చెల్లాచెదురై పోయారు.

పాలు సరఫరా లేదు

కాలికట్, సెప్టెంబర్ 11— కాలికట్ లోను, పరిసర ప్రాంతాలలోను నేడు ఎవ్వరికీ పాలు దొరకలేదు

పాలు సరఫరా కాకపోవడమే ఈ దుస్థితికి కారణం.

ఇలాంటి పరిస్థితి ఏర్పడగలదని ప్రజలకు ముందుగానే కాలికట్ పాలసరఫరా యూనియన్ తెలియజేసి వున్నది.

ఈ నగరంలోని వార్తా పత్రికల ఆఫీసు లన్నింటిని మూసివేశారు.

"అస్సాంబంద్"

ఏడు జిల్లాలలో ప్రశాంతంగా అమలు

షిల్లాంగ్, సెప్టెంబర్ 11 — "అస్సాం బంద్"ను అమలు చేయవలసింపిగా అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎన్. టి. యు. సి. కార్యకర్త శ్రీ ఎస్. రెడ్డి గాయాలు తగిలాయని ప్రజలు ఒక పోలీసు జీపును అటకాయించి దానికి నిప్పంటించారని పోలీసు అధికారి వివరించాడు.

హింసాత్మకతకు దిగిన తర్వాత పోలీసులు రెండు పర్యాయం కాల్పులు జరిపారని. ఈ కాల్పులలో ఒక వ్యక్తి మృతి చెందాడని మరొక వ్యక్తి గాయపడ్డాడని అతివ తెలిపాడు.

ఆచార్య వినోబా భావే — గాంధేయతత్వ వ్యాప్తికి ఆయన దోహదం

[సెప్టెంబర్ 11 వ తేదీన ఆచార్య వినోబా భావే 78 వ సంవత్సరంలో ప్రవేశించారు. ఆ సందర్భంగా ఆయన జీవిత విశేషాలను తెలిపే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము. — ఎడిటర్]



శ్రీ ఆర్. వి. శేషాద్రి

1895 సెప్టెంబర్ 11వ తేదీన ఆచార్య వినోబా మహారాష్ట్రలో కొలాబా జిల్లా గాగోదా గ్రామంలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య గోపాలానికి "భూదాన వినోబా" గా పరిచయమైనాడు. కారణమేమంటే పాలా మంది అమాయక ప్రజలకు ఆచార్య వినోబా కంటె భూదాన నాయకుడు వినోబా అంటేనే గుర్తుకు వస్తుంది. వినోబా పేరుకంటె అయనచేసిన సేవ అశయం అందరికి అర్థమైంది.

వినోబా తండ్రి శ్రీ నరహరి రావు. తల్లి రుక్మిణీదేవి. తమయనకు ముగ్గురు సోదరులు, ఒక సోదరికున్నారు. వినోబా జీవితంపై దాలా మందికు తల్లి ప్రభావం వున్నది. అమె దైవ భక్తి కలిగిన మాతృమూర్తి. అందుకే తన కుమారుడు వినోబాకు మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని ప్రయాసపడింది.

1910 లో వినోబా బాల్య తరగతిలో చేరాడు. పాఠశాలలోని విద్యతో పాటు చిన్నప్పటినుంచి మహారాష్ట్ర గ్రంథాలు చదువుతూ వుండేవాడు. అంతేకాదు. లోకమాన్య బాలగంగాధర తిలక్ నిర్వహించిన "కేసరి"పత్రికను కూడా తదివేవాడు చిన్నప్పటినుంచి అయనకు కారిదక అంటే బాగా ఇష్టం.

1913లో మెట్రిక్ పరీక్షానంతరం కళాశాలలో చేరాడు. పన్నెండు సంవత్సరాల వయస్సులోనే అయన బ్రహ్మచారిగా వుండాలని నిర్ణయం చేసుకున్నాడు.

1914లో ప్రథమ ప్రపంచయుద్ధం వచ్చినప్పుడే వినోబా మనస్సులో కూడా విప్లవాత్మకమైన భావాలు కలిగి, ఇంటినుంచి పారిపోవాలని అభిలాష కలిగింది. తన తదుపరి కంటె దేశసేవ అతి ముఖ్యమని అనుకొనుండా ఒక రోజు తల్లి దగ్గరికి వచ్చి "నేనిక వదువను" అని చెప్పాడు.

1916 లో ఇంటరు పరీక్ష వ్రాయడానికి వెడుతూ సూరత్‌లో దిగి అక్కడినుంచి కలకత్తా చేరాడు. తర్వాత కాశీలో సంస్కృతం నేర్చుకోవాలని విశ్వనప్పుడు అక్కడికి గాంధీజీ కూడా ఒక సభలో ఉపన్యసించడానికి నడిచిన సందర్భంలో గాంధీజీ మాటలు విని వెంటనే అధ్యాత్మిక రాజకీయ రంగాలను గురించి గాంధీజీకి ఒక లేఖ వ్రాశాడు. దానిపై గాంధీజీ వినోబాను తన వద్దకు రమన్నాడు.

1916 జూన్ 7 వ తేదీన వినోబా ఒక ఆశ్రమంలో గాంధీజీని కలుసుకున్నాడు. తర్వాత వినోబా ఆ ఆశ్రమంలో చేరాడు. అక్కడ అధ్యాపకవృత్తి చేస్తూవుండేవాడు.

1923 లో వినోబా "మహారాష్ట్ర ధర్మ" అనే మరాఠీ పత్రికను నడిపాడు. నాలుగు సంచికలు విడుదలయిన పెంటనే నాగపూర్ జైలులో జాతీయభావాలను కలిగించాడు. జూన్ 17 న వినోబాజీ జరిపరంగ సభలో ఉపన్యసించినందుకు ఒక సంవత్సరం జైలుశిక్ష విధించారు.

1924 లో గాంధీజీ అణ్వస్త్రకారం తిరువాన్కూర్ వచ్చి అస్పృశ్యుల దేవాలయ ప్రవేశ సత్యాగ్రహాన్ని నడిపారు. తరాత వార్ధాఆశ్రమంలో వుంటూ; ఖాదీ, వడకడం, కుటీర పరిశ్రమలు, జాతీయ విద్యా విధానం గురించి చుట్టుప్రక్కల గ్రామాలలో పని చేసేవాడు.

1930 లో ఉప్పు సత్యాగ్రహం చేసినప్పుడు జైలుశిక్ష అనుభవిస్తూ భగవద్గీతపై తన భావాలను "గీతా ప్రవచనం"గా రచించాడు. అంతేకాదు "గీత"ను మరాఠీలోకి అనువదించాడు.

1932 ఆగస్టు ఉద్యమంలో తొమ్మిదవ తేదీన అయనను అరెస్టుచేశారు. 1945లోజైలు తొమ్మిదిన విడుదలైన్నాడు. అప్పుడు రాయవెల్లూరు జైలులో వుండగా తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ భాషలు కూడా అభ్యసించాడు.

1949 లో "సర్వోదయ" అనే హిందీ మాసపత్రికను ప్రారంభించింది. 1955 మే వరకు నడిపాడు, 1951 మార్చి ఎనిమిదవ తేదీన పాదయాత్ర బయలుదేరి తెలంగాణా జిల్లాలలో పర్యటిస్తూ. ఏప్రిల్ 13వ తేదీన పోచంపల్లి గ్రామం చేరి సాయంత్రం సభలో హరిజనులకు భూమి దివ్యగలరా? అని కోరగానే శ్రీ రామచంద్రారెడ్డి వంద ఎకరాలు భూమిని దిన్నారు. అప్పటినుంచి భూదాన మనే కార్యక్రమాన్ని ప్రారంభించాడు. దీని పరిణామంగా అప్పటి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఢిల్లీ రిమ్మనమని ఆహ్వానాన్ని పంపాడు 1951 సెప్టెంబరు 21 న కాలినడకన ఢిల్లీ చేరుకున్నారు. అలాగే ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో పాదయాత్ర చేశాడు.

దేశంలో నేడున్న అసమానతలు పరిస్థితి చూచి శ్రీ నోరు తెరవడం లేదు. కారణ మేమంటే కార్యకర్తలు దేనికికి ప్రభావి వంటి వారు. అందరికొరమంటే తెలియపడేవారికి పెద్దతురును గురించి తెలియదు. ఎందుకంటేదీనికి ఎంత ఎక్కువగా ఉంటే దీనం అంతగా ప్రకాశిస్తుంది. కనుక మనం నిరాశచెందవలసిన పనిలేదు" అని అంటాడు వినోబాజీ.

కేరళలో అల్లరులు

(1 వ పేజీ తరువాయి)

ఎర్నాకులం ఇంజన్‌వద్ద కొచ్చిన్-కన్నూర్ ఎక్స్‌ప్రెస్‌ను పికెటింగ్ చేశారు.

అల్వాయి - ఎర్నాకులం పారిశ్రామిక ప్రాంతంలోని ఫ్యాక్టరీలు మామూలుగా పని చేస్తున్నాయని వార్తలు అందాయి

ఈ ఫ్యాక్టరీలో ఎత్యర్థి యూనియన్‌లకు చెందిన కొంతమంది కార్మికులు ("బంద్"ను బలపర్చనివారు) పికెటింగ్‌లు చేశారు.

ముగ్గురి అరెస్టు

జాతీయ రహదారిలో ఎడపల్లి, అల్వాయిల మధ్య అవరోధాలు ఏర్పాటుచేసినందుకుగాను ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు. ఈ అవరోధాలను తర్వాత పోలీసులు తొలగించివేశారు. ఎర్నాకులం నుంచి వెడుతున్న రాష్ట్రరోడ్డు ట్రాన్స్‌పోర్టు బస్సులు అయిదింటిని అపి వాటి టైర్లనుంచి గాలిని తీసివేయడం జరిగింది.

తిరువేండంలో బ్యాంకులు తెరచివున్నాయి. కాని లావాదేవీలు పరిమితంగా మాత్రం జరిగాయి

తిరువేండంలో పెరిపోర్, పెట్టిగాన్ ఆఫీసులు నేడు మామూలుగా పనిచేశాయి.

ఎర్నాకులంలో ఇరువర్గాల కార్మికుల కొట్లాట

ఎర్నాకులం, సెప్టెంబర్ 11— యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కార్మికులు ఐ. ఎన్. టి. యు. సి. కార్మికుల మధ్య జరిగిన సంఘర్షణలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు, మరికొంత మంది స్వల్పంగా గాయపడ్డారు.

ఐ. ఎన్. టి. యు. సి ఆధ్వర్యంలోని క్యాంటీన్‌ను మూసివేయించడానికి ప్రయత్నించడంతో ఈ సంఘర్షణ జరిగింది.

పోలీసుల రంగంలోకి ప్రవేశించడంతో ఈ కార్మికులు చెల్లాచెదురై పోయారు.

పాలు సరఫరా లేదు

దేశంలో అరాజకం సృష్టించడానికి అతివాద కమ్యూనిస్టుల ఎత్తుగడ

తమ తోడ్పాటుతో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో ప్రయత్నాలు

అప్రమత్తతతో మెలగాలని శ్రీకామరాజ్ హెచ్చరిక

మదురై, సెప్టెంబరు 10—

అతివాద కమ్యూనిస్టుల తోడ్పాటుతో వివిధ రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు దేశంలో అరాజక పరిస్థితిని సృష్టించడానికి యత్నిస్తున్నట్టు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నేడు ఆరోపించారు.

"ఈ ప్రభుత్వాలు హింసాత్మక, మతదురభిమానాలను రెచ్చగొడుతున్నాయి. దేశంలో అరాజక పరిస్థితిని సృష్టించడానికి ఈ విధంగా ప్రజలను రెచ్చగొట్టడం జరుగుతున్నదో అని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్న కొత్త ప్రమాదం దృష్ట్యా ప్రజలు అప్రమత్తతతో వుండాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు కార్యకర్తలు పథకాలలో ఆయన ప్రసంగిస్తూ "బంద్"లు, "సమ్మె"లు ప్రోత్సాహిస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వాలు ప్రజలకు సేవ చేయడానికి బదులు నష్టం చేస్తున్నాయని ఆయన అన్నారు.

తమ బాధ్యతనుంచి తప్పించుకొనడానికి ఈ ప్రభుత్వాలు కేంద్రంపై నిందమోపుతున్నాయని ఆయన అన్నారు.

కేంద్రంలో కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వం ఏర్పడిన పక్షంలో దేశంలో కల్లోల పరిస్థితి తప్పదని, వివిధ పార్టీలు వేరు వేరు మార్గాల పైనుకు ప్రభుత్వాన్ని లాగడానికి ప్రయత్నించ గలవని అన్నారు.

ఆరునెలలుగా రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు నడుస్తున్న పద్ధతిని చూసిన అనంతరం, కేంద్రంలో కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు లేవని తాను విశ్వసిస్తున్నానని శ్రీ కామరాజ్ అన్నారు.

భాషా సమస్యపై నెహ్రూ హామీలు

అమలు జరగగలవని శ్రీ అతుల్యఘోష్ వివరణ

కాలికట్, సెప్టెంబరు 10. — భాషా సమస్యపై స్వర్గీయ నెహ్రూ హామీలకు కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పూర్తిగా బద్ధులయి వుండగలవని ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ అతుల్య ఘోష్ నేడు అన్నారు.

నెహ్రూ హామీమేరకు ఇంగ్లీషు సహభాషగా కొనసాగగలదని ఆయన అన్నారు.

భాషా సమస్యపై నిర్బంధగడువు పెట్టడం ఉచితంకాదని. ఈ విషయంలో శ్రీ భాగ్లా అభిప్రాయాలతో కీలవించేవారు కొందరున్నారని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో అధికార పార్టీలచే బంద్‌ల నిర్వహణ

కొత్త పద్ధతి ఏర్పడినట్టు శ్రీ అతుల్యఘోష్ వివరణ

కాలికట్, సెప్టెంబర్ 10— రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష ప్రోత్సాహంతో అధికారంలోవున్న పార్టీలు నిరసిస్తున్న బంద్‌ల వల్ల దేశంలో "కొత్త పద్ధతి" ఉత్పన్నమయినట్టు ఎ. ఐ. సి. సి కోశాధికారి శ్రీ అతుల్య ఘోష్ నేడు చెప్పారు. "తమ నిరసితి ప్రస్తుతం బెంగాల్‌లో వున్నది. త్వరలో కేరళలో కూడా రానున్నది" అని శ్రీ అతుల్యఘోష్ పేర్కొన్నారు.

లోగడ ప్రతిపక్షాలు రాష్ట్రప్రభుత్వాలకు వ్యతిరేకంగా "బంద్"లు నిర్వహించడం జరిగేదని కాని ఇప్పుడు అధికారంలో వున్న పార్టీలే బంద్‌లు నిర్వహిస్తున్నవని శ్రీ అతుల్యఘోష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అధికారంలోని పార్టీలు హర్తాల్స్, ప్రదర్శనలు జరపడం దాలా వింతగా వున్నదని ఆయన అన్నారు.

రోడ్లపై వాహనాల రాకపోకలను రద్దు చేయడం ద్వారాగాని, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలను మూసి వేయడం ద్వారాగాని కేంద్ర ప్రభుత్వానికి ఈ పార్టీలు తమ నిరసనను ఏ విధంగా తెలపగలవో తమకు అర్థం కావడం లేదని శ్రీ అతుల్యఘోష్ నేడు పత్రికల వారితో అన్నారు.

బలవంతంగా మరొక కొలంబియా విమానం డ్యూబాకు మళ్లింపు

హవానా, సెప్టెంబర్ 10 — కొలంబియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఒక విమానాన్ని సాయుధులైన ముగ్గురు వ్యక్తులు, విమాన చోదకులను బెదిరించి, ఆ విమానాన్ని హడ్సు బ్యూబాలోని కాంటియాగోవద్ద బలవంతంగా దించారు. ఈ విమానంలో 16 మంది ప్రయాణీకులు నలుగురు సిబ్బంది వున్నారు.

బరన్‌క్విల్లా నుంచి ఈ విమానం బయల్దేరి బరాంగీ వెళుతుండగా, విమానం కాంటియాగో అంటోనియా, మానియో విమానాశ్రయం వద్ద స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.35 గంటలకు బలవంతంగా దించివేయడం జరిగిందని క్యూబా పౌరవిమాన కార్యాలయం నేడు ప్రకటించింది.

కొలంబియన్ విమానాన్ని బెదరింపులతో క్యూబాకు మళ్లించడం గత అయిదువారాల కాలంలో ఇది రెండవసారి.

గత ఆగస్టు ఆరవ తేదీన సాయుధులైన అయిదుగురు వ్యక్తులు డి. సి-4 విమానాన్ని హవానావద్ద నిర్బంధంగా దించివేయడం జరిగింది.

ఒరిస్సా మిశ్రమ ప్రభుత్వంలో పి. ఎస్. పి. చేరిక?

అలెప్పీ, సెప్టెంబర్ 10— ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. కామత్ నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఒరిస్సా, మధ్యప్రదేశ్ మిశ్రమ మంత్రి వర్గాలలో ప్రజా సోషలిస్టు పార్టీ ప్రవేశావకాశం గురించి పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు.

తమ పార్టీ ప్రస్తుతం బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ మిశ్రమప్రభుత్వాలలో భాగస్వామిగా కలదని ఆయన అన్నారు.

మిశ్రమ ప్రభుత్వాలలో తమ పార్టీ పాల్గొనడానికి కొన్ని షరతులను విధించినట్టు ఆయన తెలిపారు.

నాసక్ సాగర్‌వద్ద 27 మంది జాడతెలియని స్థితి

లక్నో, సెప్టెంబర్ 10— మొన్న నాసక్ సాగర్ అనకట్టకు గండిపడిన సందర్భంలో మునిగిపోయిన ప్రాంతంలో 27 మంది జాడ తెలియడంలేదు.

వైనితాల్ జిల్లాలో వరదలలో చిక్కుకున్న గ్రామస్థులకు హెలికాప్టర్ల ద్వారా ఆహారపదార్థాలను సప్లయిచేస్తున్నారు.

బీహార్ మాజీ మంత్రులపై ఆరోపణల దర్యాప్తు

సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి నియామకం

పాట్నా, సెప్టెంబర్ 10— మాజీ బీహార్ మంత్రులపై వచ్చిన ఆరోపణలకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. ఎల్. వెంకటరామ అయ్యర్ దర్యాప్తు జరుపుతారని బీహార్ ముఖ్య మంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నేడు వెల్లడించారు.

శ్రీ అయ్యర్ ఏక సభ్యక మిషన్‌గా వ్యవహరిస్తారు.

రోదసీ విహారం చేసిన నల్లులు, మొక్కలు

కేప్‌కెనెడీ, సెప్టెంబర్ 10— అమెరికా విమానదళ విమానాలు హోనొలులూ పసిఫికంలో ఉపగ్రహం.2 ను దానితోపాటు రోదసిలో విహరించివచ్చిన నల్లులను, మొక్కలను మరక్షితంగా దొరకించుకొనగలిగారు. ఇవన్నీ రోదసిలో 45 గం.లు విహరించి వచ్చాయి.

